నేడు కనిగిరిలో ఉద్యోగ మేళ

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ నెల 17వ తేదీ కనిగిరిలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కొరకు ముఖాముఖి జరుగుతుందని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సమస్త వారు కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 17న, ఒంగోలు శ్రీ హర్షిని డిగ్రీ కాలేజ్ నందు 18న మార్కాపురం డాక్టర్ శామ్యూల్ జార్జ్ ఇంజనీర్ కాలేజీ నందు 19వ తేదీ నిర్వహిస్తున్నట్లు మండలంలోని 12వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పలు రకాల ప్రైవేట్ కంపెనీలు హాజరు ఉన్నందున ఉద్యోగాలు కొరకు ముఖాముఖిలో పాల్గొని ఉపాధి పొందవలెనని ఆయన కోరారు మరింత సమాచారం కోసం కృత సూచించిన నెంబర్ను సంప్రదించండి కనిగిరి 8008986256. ఒంగోలు 6301006979, మార్కాపురం 9949914337.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

'పేస్'లో 'నారాయణ అండ్ కో సందడి'

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 'నారాయణ అండ్ కో' సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రమోషన్ లో భాగంగా కళాశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో చిట్ చాట్ చేశారు. చిత్ర కథానాయకుడు సుధాకర్ కామూకల, కథానాయక ఆర్తి, దర్శకుడు చిన్న పాపిశెట్టి, నటి ఆమని మాట్లాడారు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా చిత్రాన్ని రూపొందించామన్నారు. ముఖ్యంగా యువతను ఈ చిత్రం ఎంతో గాను ఆకట్టుకుంటుందని అందరూ ఈ సినిమాని చూసి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం చిత్రం యూనిట్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కే మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు

రమ్య మృతికి కారకులను అరెస్టు చేయాలంటూ ధర్నా

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్నారికట్ల గ్రామంలో మే నెల 27న రమ్య ఆత్మహత్యకు కారకులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ మండల కేంద్రమైన కొనకనమెట్ల బస్టాండ్ సెంటర్లో శుక్రవారం దళిత సంఘాలు ప్రజా సంఘాలు రమ్య కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా నిర్వహించారు. బీఎస్పీ ఇన్చార్జి దళిత సైన్యం జిల్లా అధ్యక్షుడు సంద్రపాటి కాలేబు మాది జనాభాల నాగయ్య ఆధ్వర్యంలో 100 మందికి పైగా రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రమ్య ఆత్మహత్యకు కారకులైన నిందితులను అరెస్టు చేయాలని దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇంతలో మార్కాపురం నుంచి ఒంగోలు వెళ్తున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్ ధర్నా వద్దకు వచ్చి మీకు న్యాయం జరిగేలా చూస్తానని ఎస్ఐ దీపిక సబ్ కలెక్టర్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు ప్రజాసంఘాల నాయకులు రమ్య కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

నేడు అంకాలమ్మ తిరుణాల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో కొలువై ఉన్న అంకాలమ్మ దేవత తిరునాళ్ల నేడు శనివారం అత్యంత వైభవంగా జరగనుంది. తిరుణాల సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. కొనకనమిట్ల మండలంతో పాటు పొదిలి మార్కాపురం దొనకొండ దర్శి మండలాలతో పాటు విజయవాడ గుంటూరు నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అంకాలమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. తిరుణాల సందర్భంగా శనివారం రాత్రికి వైసీపీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలు టిడిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్తు ప్రభ ఇండిపెండెంట్ ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభలపై పాట కచేరీలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్ ఆధ్వర్యంలో సీఐ రామకోటయ్య పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై దీపిక తెలిపారు.

చోరీల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

సీఐ భీమా నాయక్

విశాలాంధ్ర-మార్కాపురం : సర్కిల్ పరిధిలో దొంగతనాలు అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలని సిఐ యం భీమా నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దూరప్రాంతాలు లేదా విహారయాత్రలకు వెళ్లే గృహ యజమానులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు పాటించాలని, దూర ప్రాంతాలకు వెళ్లే గృహ యజమానులు ఇంటిలో భారీగా నగదు కానీ విలువైన వస్తువులు, బంగారం వంటివి ఇంటిలో గాకుండా బంధువుల ఇళ్లలో కానీ, బ్యాంక్ లాకర్లో కానీ భద్రపరచుకోవాలని సూచించారు. అలాగే 3,4 రోజులు పెళ్లిళ్లకు ఇతర అవసరాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్ స్టేషన్లో తెలియచేయాలని అన్నారు. ఇంటి పరిసరాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు అనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీఐ భీమా నాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని స్థానిక ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా తెలుగు బాప్టిస్ట్ కార్యాలయాన్ని శుక్రవారం మార్కాపురం తెలుగు బాప్టిస్ట్ అసోసియేష న్ ప్రెసిడెంట్ జీనుకుటి జాన్బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీనుకూటి జాన్ బాబు మాట్లాడుతూ

తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ తరపున మేము ఎన్నో సేవలు చేస్తున్నామని, కొన్ని గ్రామాలలో త్రాగటానికి నీరు లేని చోట బోర్లు చేయించి,ఆ గ్రామంలో నివసిస్తున్నటువంటి ప్రజలకు నీటిని అందిస్తున్నామని, అలాగే కొంతమంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి, వారికి మిషన్లు కూడా ఇప్పించడం జరిగిందన్నారు. ఇంకా ఎన్నో సేవలు చేసుకుంటూ మా తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ తరపున సేవలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగా నాగరాజు, తెలుగు బాప్టిస్ పాస్టర్స్, అసోసియేషన్ ప్రెసిడెంట్, కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

దారపనేని అమృత ఓణీల వేడుక

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన దారపనేని చంద్ర - రాద కుమార్తె అమృత ఓణీల వేడుక వైభవంగా జరిగింది. శుక్రవారం విజయవాడలోని భవానీపురంలో జరిగిన ఓణీల వేడుకలలో కార్య

క్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని రాజా, టిడిపి గ్రామ తెలుగు యువత అధ్యక్షులు దారపనేని చంద్రశేఖర్, దారపనేని నరేంద్రబాబు, దారపనేని కృష్ణ, కోటయ్య, విజయ్, గద్దం శేషు, దారపనేని కేశవరావు, అశోక్, మాధవరావు, సురేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

తగ్గని భానుడి 'భగభగలు'

- ప్రజలను బెంబేలెత్తిస్తున్న ఎండలు
- 43 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- అల్లాడుతున్న చిరు వ్యాపారులు
- బెంబేలెత్తుతున్న విద్యార్థులు, తల్లితండ్రులు

విశాలాంధ్ర-ఒంగోలు : రోజురోజుకు జిల్లాలో ఎండల తీవ్రత పెరుగుతుంది. ప్రతి రోజు 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 గంటల నుండే ఎండలు ప్రజలను భయపెడుతున్నాయి. సాయంత్రం ఏడు గంటలకు కూడా వేడిగాలులు తగ్గటం లేదు.దీంతో ప్రజలను ఇంటిని వదిలి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. పట్టణ ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రజలు ఎవ్వరూ రోడ్లపైకి రావటం లేదు. సాయంత్రం, ఉదయం వేళల్లోనే తమ పనులు ముగించుకుంటున్నారు. ఎక్కువ భాగం ఇంటికే పరిమితమై కూలర్ల కింద, ఏసీల మాటున సేదతీరేందుకు ప్రయత్నిస్తుండగా, ఇవిలేని పేదలు మాత్రం ఎండ తీవ్రతకు అల్లాడుతూ చెట్ల నీడన సేద తీరేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఇదే సమయంలో విద్యుత్ కోతలు కూడా విధించటంతో ప్రజలు ఏం చేయాలో పాలుపోని పరిస్థితిలో ఉన్నారు. ఈనెల 12 వ తేదీ నుండి జిల్లాలో పాఠశాలలు కూడా పునఃప్రారంభించారు. ప్రభుత్వం వారం రోజుల పాటు ఒంటిపూట బడులు నిర్వహించాలని చెప్పారు.అయితే ఉదయం 8 గంటల నుండే ఎండల తీవ్రత అధికంగాఉండటంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులకు ఏం చేయాలో పాలుపోవటం లేదు. ఎండ తీవ్రత కారణంగా హాజరు శాతం గణనీయంగా తగ్గింది. పాఠశాలల ప్రారంభ తేదీని మరి కొద్దిరోజుల పాటు వాయిదా వేసి ఉంటే బాగుండేదని విద్యార్థుల తల్లితండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఎండ తీవ్రత కారణంగా చిరు వ్యాపారుల దారుణంగా మారింది. కేవలం ఉదయం 10గంటల సమయం వరకు మాత్రమే వ్యాపారాలు చేసుకుంటూ ఇంటిబాట పడుతున్నారు. తిరిగి సాయంత్రం ఆరు గంటల తర్వాత తిరిగి వ్యాపారం చేసుకుంటున్నారు. ఎక్కువ సమయం వ్యాపారాలు చేయని కారణంగా, ఎండ కారణంగా వ్యాపారాలు కూడా మందగించిన కారణంగా తమకు కనీసం కూలి కూడా గిట్టుబాటు కావటం లేదని చిరు వ్యాపారులు వాపోతున్నారు. చిన్నారులు,వృద్ధులు కేవలం ఇంటికే పరిమితమవుతున్నారు. త్వరగా వర్షాలు పడి వాతావరణం చల్లబడాలని ప్రజలకు కోరుకుంటున్నారు.

ఇంటింటికి సంక్షేమం జగనన్నకే సాధ్యం

ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఇంటింటికి పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టివేణు గోపాల్ అన్నారు. శుక్రవారం దర్శి నగర పంచాయతీ పరిధిలోని నాలుగో సచివాలయం పరిధిలోని పదో వార్డులో గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐదు గంటలకు ఎనిమిదవ వార్డులు గడపగడపకు వైఎస్ఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు మౌలిక వస్త్ర గురించి త్రాగునీటి అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అందించి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ మోహన్‌రెడ్డి పిసి రెడ్డి ఫోటో వార్డు కౌన్సిలర్ బాబు పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అవార్డుకు ప్రభుత్వ కళాశాల బైపీసీ విద్యార్థిని

విశాలాంధ్ర-టంగుటూరు : జిల్లా స్థాయి అవార్డుకు శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల టంగుటూరు విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.నారాయణరావు తెలియ జేసారు. జిల్లా స్థాయిలో జరగనున్న జగనన్న ఆణిముత్యాలు అవార్డుకు యస్. స్పందన ఎంపికైయ్యారు. శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ కళాశాల టంగుటూరులో సీనియర్ బైపీసీలో 972/1000 మార్కులతో జిల్లా ప్రథమ ర్యాంక్ సాధించింది. ఈమె 6 నుండి 10వ తరగతి వరకు టంగుటూరు ప్రభుత్వ హైస్కూల్ నందు చదివి 10వ తరగతిలో 551/600. మార్కులతో స్కూల్ ఫస్ట్ వచ్చింది. తండ్రి కోటేశ్వరరావు, తల్లి యశోదలకు 3వ కుమార్తె. తల్లిదండ్రులు ఇద్దరూ రోజువారీ కూలీలు. విద్యాశాఖ అధికారులు యస్ స్పందనను ఈ నెల 17వ తేదీన జరగబోయే కార్యక్రమంలో అవార్డుతో పాటు, 50 వేల రూపాయల నగదును అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికైన స్పందన ను ప్రిన్సిపాల్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చిడిపోతు వెంకటేశ్వర్లు, ఉన్న వెంకట సుబ్బయ్య, కారుమంచి సుబ్బారావు అభినందనలు తెలియజేసారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్య

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని పొదిలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుధా మారుతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన జన భగీరథ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. కేంద్రాలలో చిన్నారులకు ఇంగ్లీష్ మీడియంలో కూడా విద్య బోధన చేయడం జరుగుతుందన్నారు. జులై ఒకటో తేదీ నుంచి గర్భవతులకు బాలింతలకు ఇంటి వద్దకే రేషన్ సరుకులతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని గ్రామస్తులు తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీ ప్రసన్న అంగన్వాడి కార్యకర్తలు రాణి సునీత విజయ్ కుమారి మహిళా పోలీస్ ఆశాజ్యోతి పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తను పరామర్శించిన చింతల చెరువు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం చిన ఇర్లపాడుకి చెందిన వైసీపీ నాయకులు ముద్ద జయరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయనకు 20 వేలరూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్య నారాయణరెడ్డి

మాట్లాడుతూ వైసిపి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. ఎవరు అధైర్య పడద్దని వారికి భరోసా కల్పించారు. అదేవిధంగా పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి రాష్ట్ర పార్టీ గుర్తింపునిస్తుందని అన్నారు. కనిగిరి నియోజక వర్గంలో కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, సర్పంచ్ బాబు (దానమ్మ) మాజీ సర్పంచ్ ఏగయ్య, వైసిపి నాయకులు సంగు బ్రహ్మారెడ్డి, సంగు వెంకటేశ్వర్ రెడ్డి, వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, వైసీపీ నాయకులు మూలే గోపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు మన్నం నాగయ్య,శివారెడ్డి, ఫణీంద్ర రెడ్డి, రత్నం, అంజి,తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న నారాయణ స్కూల్‌ను సీజ్ చేయాలి

ఎంఈఓ ప్రసాద్‌రావుకు ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ అనుమతులు లేకుండా వేసవి సెలవులు ప్రారంభించిన నారాయణ స్కూల్ ను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం ఎంఈఓ ప్రసాద్ రావుకు వినతిపత్రం అందించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పవన్ కళ్యాణ్, కనిగిరి నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ ఇష్రాస్, చైతన్య, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. గత నెల 25వ తేదీన ఆర్జెడి ఆదేశాల మేరకు డిప్యూటీ పాఠశాలను సీజ్ చేస్తే వేసవి పాఠశాల సెలవులు అనంతరం యథావిధిగా నడుస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఈఎంఈవో ప్రసాద్‌రావు నారాయణ పాఠశాలను తనిఖీ చేసి బ్రదర్ స్కూల్ పేరు మీదే పాఠశాల నిర్వహించాలని పాఠశాల సిబ్బందిని హెచ్చరించారు. నారాయణ స్కూల్ పేరు మీద ఉన్న పోస్టర్లను, ఫీజు రిసిప్టను పరిశీలించి పాఠశాల సిబ్బందిపై ఎంఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో బాలిక ఉన్నత పాఠశాలకు దూరంగా ప్రైవేటు పాఠశాలను తరలించే విధంగా యాజమాన్యంతో మాట్లాడి నట్టు ఎంఈఓ ప్రసాద్ రావు ఏఐఎస్ఎఫ్ నాయకులకు తెలిపారు. విద్య హక్కు చట్టం ప్రకారం బాలిక ఉన్నత పాఠశాల పరిధిలో ప్రైవేటు పాఠశాల నిర్వహిస్తే భవిష్యత్తులో ఆందోళన చేపడతామని ఏఐఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు.

వడ్డెర యూత్ అధ్యక్షునిగా మాధవరాజ్

విశాలాంధ్ర -వెలిగండ్ల : కనిగిరి నియోజకవర్గం వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మాధవ రాజ్ ఎన్నికయ్యారు. గురువారం గుంటూరులో జరిగిన వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభ కనిగిరి నియోజకవర్గానికి వడ్డెర యువత అధ్యక్షులుగా మాధవ రాజ్ ఎంపిక చేశారు. ఈయన వెలిగండ్ల మండలం పద్మాపురం గ్రామావాసి వడ్డెర సమస్యల పైన నిరంతరం కృషికి గుర్తించిన రాష్ట్ర నాయకత్వం అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అయిన మాట్లాడుతూ కనిగిరిలోని వడ్డెర సమస్యల పైన నిరంతరం పనిచేస్తానని వారి అభివృద్ధికి ప్రభుత్వం నుండి రావలసిన పథకాల కొరకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లపు శివయ్య, కనిగిరి నియోజకవర్గం వడ్డెరలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అలకలోనే చినుకు

- 12 మండలాల్లో పలకరించని వరుణుడు
- జిల్లాలో అడుగంటుతున్న భూగర్భ జలాలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఖరీఫ్ కాలం మొదలై పక్షం దాటింది. అయినా చినుకు జాడ కనిపించడం లేదు. వర్షాలతో చల్లబడాల్సిన వాతావరణం ఇప్పటికీ విపరీతమైన వేడు గాలులతో దడ పుట్టిస్తుంది. జిల్లాలో చాలాచోట్ల 44 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎన్నడూ లేనంతగా ఈసారి రుతు పవనాలు ఆలస్యం అయ్యాయి. దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు పలువు రైతులు వరుణుడి కరుణ కోసం ఆకాశము వైపు ఆశగా చూస్తున్నారు. వేడి గాలుల తీవ్రత, చినుకు జాడ లేకపోవడంతో భూగర్భ జలాలు నానాటికి పాతాళం వైపు పరుగు తీస్తున్నాయి. పశ్చిమ ప్రాంతంలో తాగునీటి ఎద్దటి పెరిగిపోతోంది. పలు నియోజకవర్గాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తేనే దాహం తీరేది. వేడిగాలులో ప్రభావంతో అక్కడక్కడ బోర్ల కింద వేసిన పత్తి పంటకు ఎర్ర తెగులు ఆశించి గిడసబారిపోయింది. ఇలాంటి తరుణంలో వర్షాలు మరింత ఆలస్యం అవుతాయనే సమాచారంతో అంతటాని నిరుత్సాహం నెలకుంది.

ఆటపాటల విద్య పిల్లల భవిష్యత్తుకు తొలిమెట్టు

విశాలాంధ్ర-పీసీపల్లి : ఆటపాటల విద్య పిల్లల భవిష్యత్తుకు తొలిమెట్టు అని ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా అన్నారు. శుక్రవారం రామాపురం అంగన్వాడీ కేంద్రంలో జన భాగీదారి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జరీనా మాట్లాడుతూ పిల్లలు నిజమైన అభివృద్ధి ఎదుగుదల అంగన్వాడీ కేంద్రంలో నే మొదలవుతుందన్నారు. పిల్లల పురోభివృద్ధికి శారీరక మానసిక వ్యక్తిత్వ వికాసానికి అంగన్వాడి కేంద్రాల దోహదడతాయన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జరీనా తోపాటు అంగన్వాడి టీచర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలకయ్యే నీటి ఖర్చును ప్రభుత్వమే భరించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఉద్యానవన పంటలకు ట్యాంకర్ల ద్వారా తోలటానికి అయ్యే నీటి ఖర్చును ప్రభుత్వమే భరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవుండ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో ప్రజలు తీవ్ర కరువుతో అల్లాడుతున్నారు. తీవ్ర మంచినీటి సమస్యతో గొంతు ఎండే పరిస్థితి ఉందన్నారు. ఈ ప్రాంతంలో వెయ్యి అడుగుల లోతు బోరుబావి తవ్వినా నీళ్లు చుక్క కూడా రావటం లేదని అన్నారు. ట్యాంకర్ల ద్వారా ప్రతి గ్రామానికి మంచినీటిని సరఫరా చేయాలన్నారు. ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన బత్తాయి, బొప్పాయి, మామిడి తదితర ఉద్యాన పంటలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ ప్రాంత రైతాంగం ప్రభుత్వపై ఒత్తిడి చేయడానికి అధిక సంఖ్యలో జూన్ 24వ తేదీన యర్రగొండపాలెంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రామయ్య, మన్నే సాంబ శివరావు, రైతు నాయకులు వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

19న కలెక్టర్ ఆఫీస్ వద్ద మెడికల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

ఉద్యోగుల ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లాలోని వివిధ భాగాలలో పనిచేయుచున్న (రిమ్స్, సిహెచ్సి, పిహెచ్సి, మరియు ఎంసిహెచ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు ఒంగోలులో జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా జరుగుతుందని ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మెడికల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బొప్పరాజు చిన్నరాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక మల్లయ్య లింగం భవన్లో జిల్లా ఆప్కాస్ మెడికల్ వివిధ విభాగాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం జరిగింది. బొప్ప రాజు చిన్న రాయుడు మాట్లాడుతూ ఆప్కాస్ మెడికల్ వివిధ విభాగాల అవుట్సోర్సింగ్ ఉద్యోగుల చాలీచాలని జీతాలతో కుటుంబం పోషించు కోలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వం పెద్ద మనసుతో

మెడికల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిశీలించి పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి మాట్లాడుతూ మెడికల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి హెచ్ఆర్ఏ కూడా ఇవ్వాలని పై సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19వ తేదీన జరుగు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బందెల ప్రసాద్, వై శ్రీనివాస్, ఎస్ కే బాజీద్ వలి, బ్రహ్మ నాయుడు, సిద్ధవలి, చాముండేశ్వరి, రమణా నాయక్ ,వెంకట్రావు,మణి బాబు,వందనం తదితరులు పాల్గొన్నారు.

దేవుడు భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు

'విశాలాంధ్ర' కథనానికి కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ మండలంలోని వెలసి ఉన్న దక్షిణ సింహాచలంగా పేర్కొనే శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆస్తులను అన్యాక్రాంతులు ఆక్రమించి యధేచ్ఛగా అమ్ముకుంటున్నారని తెలిసి దేవుడు భూమికి శఠగోపం.. శీర్షికను బుధవారం ప్రచురించింది. ఈ కథనానికి స్పందించి నరసింహస్వామి ఆలయ కార్యదర్శి కృష్ణవేణి శుక్రవారం దేవాలయం ఆస్తి అయిన భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రధానంగా సోమరాజు పల్లి సర్వేనెంబర్ 607లో వ్యవసాయ భూమిలో 2.98 ఎకరాల భూమిని గత కొద్ది రోజుల క్రితమే తప్పుడు దస్తావేజులు ఏర్పరచి దానిలో కొంత భాగం అధికార పార్టీ నేత అండదండలతో రియల్టర్లకు సెంటు 70 వేల రూపాయల లెక్కన అమ్మకాలు నిర్వహించారు. రెవెన్యూ అధికారులను అప్పుడు పని చేసే కాకిలకు భారీగా ముడుపులు అప్పజెప్పి యధేచ్ఛగా అమ్మకాలు సాగించారు. అయితే దేవా దాయ ఆస్తి స్వామికే చెందుతుందని కోర్టు తీర్పు ఇవ్వడంతో అధికారులు పత్రికల్లో వచ్చిన కథనాలకు మేల్కొని ఈ భూమిలో ఆక్రమణ చేస్తే కఠిన చర్యలు అన్న హెచ్చరిక బోర్డు పెట్టారు. స్వామి వారి ఆస్తి తమ సొంత హక్కు లాగా ఇష్టాను సారంగా అధికార పార్టీ నేతలు టిడిపి నాయకులు కుమ్మక్కై అమ్ముతున్న వారికి కొనుగోలు చేస్తున్న వారికి కఠిన చర్యలు తప్పవని ఆలయ కార్యదర్శి కృష్ణవేణి తెలిపారు.

విద్యార్థులు యూనిఫామ్ ధరించాలి

పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు

విశాలాంధ్ర - జరుగుమల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన విద్యా కానుకలో ఉన్న యూనిఫామ్స్ విద్యార్థులు అందరూ ధరించాలని జరుగుమల్లి మండల ఉన్నత పాఠశాల నందు శుక్రవారం విద్యార్థుల సమావేశంలో హెచ్‌యం శ్రీనివాసరావు తెలియజేసినారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులకు విద్యా కానుక కిట్టులో పిల్లలకు 3 జతల యూనీఫార్మ్‌ను టైలర్ ద్వారా కుట్టించుకొను విధానం ఆయా తరగతుల ప్రకారం వివరాలు వెల్లడించడం జరిగింది. టైలర్‌కు చూపించి యూనీఫార్మ్ దుస్తులు కుట్టించుకోవాలసించిగా కోరారు. ఈ వీడియో లింకులను విద్యార్థుల తల్లితండ్రులకు మరియు టైలర్స్‌కు చేరేలాగు భాద్యత వహించవలసించిగా తెలియజేసినారు. ఈ వీడియోలు డిక్షా ఏ పి యూట్యూబ్ చానెల్ నందు కలవు అందరు తప్పక అనుసరించి విద్యార్థులు యూనిఫామ్స్ ధరించవలసినదిగా కోరారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని వెంగళాయపల్లి ఎస్సీ కాలనీలో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి స్థానిక ఎస్సై ఏ నాగేశ్వరరావు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని యువకులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఏరువ నరసింహం సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శన్ కరణం మహా లక్ష్మయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బయ్యవరంలో 'పల్లెనిద్ర'

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని బయ్యవర గ్రామంలో బొల్లేపల్లి ఆదినారాయణ మాలేపాటి నరసింహారావు అధ్యక్షతన నా పల్లె నిద్ర కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా బొల్లేపల్లి ఆదినారాయణ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగాయని విద్యుత్ ఎప్పుడు ఉంటుందో అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయని రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మాలపాటి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని మద్యపాన నిషేధం చేస్తానని అబద్ధాలు చెప్పి గద్దె ఎక్కి పబ్బము గడుపుకుంటున్నాడని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారములో ఉన్న సమయంలో ఏదైనా జరిగితే ప్రభుత్వము వెంటనే చర్యలు పూనుకుందని అన్నారు. అలాగే పరిటాల సురేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల వారి కోసం టిడిపి పార్టీని గెలిపించాలని అన్నారు. దేశములోని వ్యవస్థలు అన్నింటిని వైఎస్ఆర్ పార్టీ చెడగొడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడుసు మళ్ళ బ్రహ్మారావు, జీలగ ఏడుకొండలు, వెంకటరావు, జాస్తి శ్రీను, సోమవరపు ప్రభాకర్, జనార్ధను ఆవులమంద నరసింహారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ఉమామహేశ్వర పురం గ్రామాన్ని సందర్శించిన డీపీఓ

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఉమా మహేశ్వరపురం గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ ఉమామహేశ్వర పురం గ్రామానికి కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు(సాగి) మంజూరు అయ్యాయని అన్నారు. ఆ నిధులతో మంచినీటి సౌకర్యం, పారిశుద్యం, సైడ్ కాలువలు, డ్రైనేజీ క్లీనింగ్, బ్లీచింగ్, తడి పొడి చెత్త సేకరించి, పిడబ్ల్యుసి షెడ్లలో వాన పాములు వేసి వర్మీ కంపోస్ట్ తయారు కు నిధులు వాడుకోవచ్చు అన్నారు. ప్రతిరోజు స్వచ్ఛ సేవకులు గ్రామ ప్రధాన వీధుల వెంట తడి పొడి చెత్తను సేకరించి షెడ్లలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే కుసుమకుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మధుసూదన్ రావు, గ్రామ సర్పంచి వేముల పద్మావతి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రమేష్, రాజశేఖర్ రెడ్డి, పూరిమెట్ల సర్పంచి రామాంజి పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు లింగయ్య మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం సీపీఐ నాయకుడు కార్చురి లింగయ్య శుక్రవారం మృతి చెందాడు. అయన మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతునికి కమ్యూనిస్ట్ పార్టీ జెండాను సీపీఐ నాయకులు కప్పి అయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన పార్టీలో అనేక సంవత్సరాలు పనిచేసి తన దైన పాత్రను పోషించారు. ఈయన మృతి కమ్యూనిస్ట్ పార్టీకి, గ్రామానికి తీరని లోటని వారు చెపుతున్నారు. ఈయన కమ్యూనిస్ట్ పార్టీలో వివిధ శాఖలలో, కార్యక్రమంలో పాల్గొనేవారని వారు చెపుతున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి శ్రీనివాస్, మండల కార్యదర్శి రామయ్య, మన్నెం తిరుపతయ్య, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మన్నే సాంబశివరావు మన్నెం శివ నారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి భూ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

- ఎమ్మెల్యే అతని అనుచరుల నుండి ప్రాణహాని ఉంది
- వైసీపీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి భూ ఆక్రమణలపై సిబిఐ ఎంక్వయిరీ వేయించాలని వైసీపీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మంగమూరు రోడ్డులోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కాపురం నియోజక వర్గంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి భూ ఆక్రమణలకు, అవినీతికి అంతే లేకుండా పోయిందన్నారు. నియోజక వర్గంలో తాను పర్యటించినప్పుడు తనకు ప్రజల నుండి అనేక అర్జీలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, అతని సోదరుడు కృష్ణమోహన్, ఎమ్మెల్యే మామ ఉడుముల శ్రీనివాసుల రెడ్డి అక్రమాలకు అంతే లేకుండా పోయిందన్నారు. సమాచారం తనకు వచ్చిందని తెలిసిన ఎమ్మెల్యే దళిత అనుచరలుతనకు బెదిరింపు కాల్స్ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కుటుంబం నుండి తనకు ప్రాణ హాని ఉందన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీకి, కలెక్టర్‌కు, ముఖ్యమంత్రికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశామన్నారు. ఒకే మండలంలో 16 మంది విఆర్ఓలు అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయ్యారంటే ఎంత అవినీతి జరిగిందో తెలుసుకోవచ్చున్నారు. ఎమ్మెల్యే తన బంధువులను వీఆర్వోలుగా తన మండలంలోని వేయించుకుని రాయవరం మెడికల్ కాలేజి భూములలో వందల ఎకరాలు అవినీతి చేశారని, అలాగే ప్రయివేటు భూములను కూడా కబ్జా చేశారని ఆరోపించారు. వారి అవినీతికి సంబంధించి 700 ఫైల్స్ ఉండగా ఇప్పటి వరకు ఎంక్వయిరీ అధికారులు కేవలం 600 ఫైళ్లకు మాత్రమే క్లీన్ చిట్ ఇచ్చారని, మిగిలిన 100 ఫైళ్ల సంగతి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని అంబటి శ్రీనివాసరెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి గిద్దలూరు వైఎస్ఆర్సిపి నేత పిడతల ప్రవీణ్ కుమార్‌రెడ్డి శుక్రవారం హాజరయ్యారు. నూతన గృహాన్ని సందర్శించి శ్రీనివాసరెడ్డికి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు ప్రవీణ్ కుమార్‌రెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శీలం శివారెడ్డి, సుల్తాన్, మనోజ్ కుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సంపత్ ఉన్నారు.

18న నాగినేని పౌరాణిక రంగస్థల ప్రదర్శనలు

కరపత్రాలను ఆవిష్కరించిన ట్రాఫిక్ డీఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : బహుముఖ ప్రజ్ఞాశాలి నాగినేని నరసింహారావు 12వ వర్ధంతి సభా కార్యక్రమ వివరాల కరపత్రికను శుక్రవారం ఉదయం ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పి విక్రమ్ శ్రీనివాస రావు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 'సకల కళల సమాహారం' నాటకం అని, నేటి సాంకేతిక యుగంలో పౌరాణిక నాటకరంగ బలోపేతానికి శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మిడసల మల్లికార్జునరావు, కనుమాల రాఘవులు మాట్లాడుతూ 18వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ నాగినేని నరసింహారావు గారి వర్ధంతి సభ కార్యక్రమం, 8 గంటలకు జరుగనున్న సాంస్కృతిక కార్యక్రమాలలో దేవ నర్తకి నుండి ఓ ఘట్టం చిలకమర్తి వారి గయోపాఖ్యానం నాటకం నుండి యుద్ధఘట్టం, బలిజేపల్లి వారి సత్య హరిశ్చంద్ర నాటకం నుండి వారణాసి ఘట్టం లను ప్రదర్శిస్తామన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న), ప్రముఖ ఆగమ వేద పండితులు పరాంకుశం కేశవాచార్యులు, ఆత్మీయ అతిధులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.సీతారామయ్య డాక్టర్ చిటితోటి జీవన్, నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు టి అరుణ, ప్రరసం అధ్యక్షులు డాక్టర్ డాక్టర్ నూనె అంకమ్మరావు ప్రరస అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, ప్రముఖ సినీ నటులు ఊసా మధుబాబు తదితరులు హాజరు కానున్నారని వారు తెలిపారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవ సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, అసోసియేషన్ ప్రతినిధులు చిడితోటి బాబురావు, కొప్పోలు వెంకటేశ్వరు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందరికి చేరాలి

కొండపి వైసీపీ ఇన్‌చార్జ్ వరికూటి అశోక్‌బాబు

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల పరిధిలోని పాలేటిపాడు గ్రామ సచివాలయం నుండి గ్రామంలో శుక్రవారం నాడు గడప గడప కార్యక్రమంలో కొండపి వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు అట్టహాసంగా ప్రారంభిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం పథకాల గురించి వివరించి ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా జగన్ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెయస్‌సి కన్వీనర్ తాటి కొండ రామ చంద్రరావు, ఏయంసి డైరెక్టర్ పల్లాల శివకోట రెడ్డి, బత్తిన మనోహర్, కనపర్తి శేష రెడ్డి,స్థానిక ఎంపీటీసీ కాకర్ల మూడి సురేష్, కారుమంచి బ్రహ్మయ్య, సచివాలయం కన్వీనర్లు గద్దల చైతన్య స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సతీష్ కుమార్, భారీగా పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశంలో 'ముత్తుముల'

విశాలాంధ్ర-గిద్దలూరు :

పట్టణంలోని కొనెవారీ వీధిలో మానం ప్రభాకర్‌రెడ్డి, రాజేశ్వరి దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

పచ్చి రొట్ట విత్తనాలకు పేర్లు నమోదు చేసుకోండి

వ్యవసాయధికారి యుగంధర్‌రెడ్డి

విశాలాంధ్ర-జరుగుమల్లి : ఖరీఫ్ వ్యవసాయ సీజన్ క్రింద పచ్చి రొట్ట విత్తనాలకు ఆర్బీకెలో రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని జరుగుమల్లి మండల వ్యవసాయధికారి యుగంధర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. జనుమా 10 కేజీలి సబ్సిడీతో 420 రూ, జీలుగ 10 కేజీలు సబ్సిడీతో 395 రూ, పిల్లి పెసర 10 కేజీలు సబ్సిడీతో రూ.388గా ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను రైతులు గారిష్టంగా 5 ఎకరాలకు సరిపడ విత్తనాలను తీసుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.

ఇద్దరి పేకాటరాయుళ్ల అరెస్టు

విశాలాంధ్ర-కంభం : కంభం చెరువు కట్టకు పోవు దారిలో అరటి పొలాలలో పేకాట ఆడుతున్న ఇద్దరిని ఎస్ఐ వి నాగమలేశ్వరరావు తన సిబ్బంది తో ఇద్దరిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 9700-00 రూపాయలు స్వాదీనం చేసుకొని వారిని కంభం పోలీస్ స్టేషన్‌కు తరలించినారు కంభం మండల పరిధిలో ఎవరైన చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడిన యెడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోన బడునని ఎస్ఐ వి నాగ మల్లేశ్వరరావు తెలిపారు.

విద్యాభివృద్ధికి సీఎం జగన్ కృషి

విశాలాంధ్ర - పిట్టల వానిపాలెం : విద్యాభి వృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన షేక్ ఖదిరా, షేక్ జాస్మిన్‌లకు శుక్రవారం ఎమ్మెల్యే కోన రఘుపతి సత్కరించి వారికి ప్రథమ బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి సీఎం కృషి చేస్తున్నారని చెప్పారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని చెప్పారు. తల్లిదండ్రులకు పిల్లల చదువులు భారం కాకూడదనే అమ్మ ఒడి పథకం కింద ఆర్థిక సహాయం అందజే యడంతో పాటు జగనన్న విద్యా కానుక కిట్లలలో వారికి అవసరమైన అన్ని వస్తువులను ప్రభుత్వమే ఉచితంగా సమకూరుస్తుందని అదేవిధంగా జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజ నాన్ని అందిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థీ జగనన్న విద్యా కానుక కిట్లను సద్వినియోగం చేసుకోని, ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్డీవో రవీంద్ర, డీఈవో రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. మురళీధరరావు, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ ఏనా డి.ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

క్రీడాకారునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల : క్రీడలలో రాణించి చీరాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసు కురావాలని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.బాబు రావు అన్నారు. శుక్రవారం చీరాల రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్‌క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనంలో పందిళ్ళపల్లికి చెందిన అథ్లెటిక్స్ క్రీడాకారుడు రాయిని ప్రదీప్ నాయుడుకు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే క్రీడలలో పాల్గొనేందుకు గచ్చిబౌలి క్రీడల స్టేడియంలో శిక్షణ తీసుకునేందుకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం చేయమని క్లబ్‌లను, కోరినందువలన రోటరీ సభ్యులు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ సుభాషిణి సహకారంతో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసామని అన్నారు. ఒకప్పుడు క్రీడాకారుడిగా రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్‌లలో చాలా బహుమతులు సాధించారని, మీరు కూడా బాగా కష్టపడి 100మీటర్ల రన్నింగ్‌లో ఆ ఒక్క సెకన్ తేడాను కూడా అధిగ మించి ప్రైజ్‌తో చీరాలకు మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐఏఎస్ ర్యాంకర్ వినూత్నకు ఘన సత్కారం

విశాలాంధ్ర -ఒంగోలు : ఒంగోలుకి చెందిన ఐఏఎస్ ర్యాంకర్ బొల్లి వినూత్నను శ్రీ హర్షిని కళాశాల యజమాన్యం శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వినూత్నను, ఆమె తండ్రి పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి రవి లను శ్రీ హర్షిని కళాశాల అధినేత గోరంట్ల రవికుమార్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వినూత్న ఐఏఎస్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులతో ముఖాముఖి సంభాషణలో సివిల్స్ కొరకు ఏ రకముగా అంకిత భావంతో చదవాలి,సివిల్స్, ప్రిలిమ్స్, మైన్స్, ఇంటర్వ్యూలు ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలో తెలియజేశారు తనమీద తనకు గట్టి విశ్వాసం, అంకిత భావం ముఖ్య మని తెలిపారు. తదుపరి శ్రీ హర్షిణి డిగ్రీ విద్యార్థులు అడిగిన పలు పశ్నలను చక్కని వివరాలు ఇచ్చినారు. ఒక మహిళ ఐఏఎస్ అధికారిగా ఇతర సమస్యలతో పాటు మహిళా సాధికారత,విద్య పేదరిక నిర్మూలనకు మంచి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తదుపరి ఇటీవల జరిగిన పోలిస్ సెలక్షన్ విజయం సాధించిన శ్రీ హర్షిణి డిగ్రీ విద్యార్థులు, శాయి, లీలాశాయి, ముఖేష్, పూజిత, సుభిషిణి మరియు మాదవరావులకు మెమోంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ అంజనేయులు, రాజు మాష్టరు, కాలేజీ అద్యాపకవర్గం పాల్గొన్నారు. లెక్చరర్ల ఇస్మాయిల్ వందల సమర్పణ చేసినారు.

బాధితులకు సత్వర న్యాయం చెయ్యాలి

జిల్లా ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ, పోక్సో/రేప్ కేసులు, ప్రత్యేకంగా దర్యాప్తు జరుగుతున్న కేసులపై జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్ని సబ్ డివిజన్ ల డీఎస్పీలతో జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఎస్పీ జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నమోదు చేసిన కేసులను మరియు డిఎస్పీ స్థాయి అధికారి ప్రత్యేక దర్యాప్తు చేస్తున్నకేసుల వారీగా సమీక్షించి, వివిధ దశల్లో పెండింగ్ ఉన్న కేసుల గురించి, పెండింగ్‌కు గల కారణాలు అధికారులను ఆరా తీసి, ఆయా కేసుల సత్వర పరిష్కారం దోహదపడే తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసి ముద్దాయిల అరెస్ట్, తగిన సాక్ష్యా ధారాలతో కోర్ట్ లో నిర్ణీత సమయంలో చార్జిషీట్‌లను దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, అదే విధంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణలో పారదర్శకంగా, నిష్పాక్షపతంగా వ్యవహరించాలని, ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు, దర్యాప్తులో అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. అనంతరం డిఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక దర్యాప్తు చేస్తున్న రేప్/పోక్సో, క్రైమ్ ఎగైనెస్ట్ వుమన్, చీటింగ్, దొంగతనం, భౌతిక దాడులు, రోడ్డు యాక్సిడెంట్లు మరియు ఇతర కేసులను కూడా సమీక్షించి అధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని, కేసుల్లో దర్యాప్తు సమగ్రంగా చేపట్టి ఆధారాలు సక్రమంగా, శాస్త్రీయ పద్ధతులలో సేకరించాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్/ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించి నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ ఫైల్ చేయాలని, కేసుల్లో శిక్షాశాతం పెంచేందుకు ఎక్కువ కృషి చేయాలని సూచిం చారు.

అలాగే పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేయాలని, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ట్రేస్ చెయ్యాలని, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, గంజాయి రవాణా, విక్రయాలు నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రి సమయాల్లో బీట్ వ్యవస్థను పటిష్ట పరిచి పెట్రోలింగ్ పెంచాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ అంకిత సురాన పాల్గొన్నారు.

మోదీ నియంతృత్వ పాలనను తిప్పి కొట్టాలి

విశాలాంధ్ర - బాపట్ల : మోడీ ప్రధాని మోడీ నియంతృత్వ పోకడలను సమర్ధవంతంగా తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఏకమవ్వాలని భారత్ బచావో రాష్ట్ర కార్యదర్శి దుడ్డు ప్రభాకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం భారత్ బచావో - బిజెపి హటావో నినాదంతో జిల్లా మహాసభ జరిగింది. అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు గుదే రాజారావు ఈ సభకు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా దుడ్డు ప్రభాకర్ మాట్లాడుతూ దానికి స్వాతంత్రం వచ్చాక నరేంద్ర మోడీ లాంటి నియంత ప్రధానిని ఇంతవరకు చూడలేదన్నారు. మోడీ పాలనలో దేశం 50 ఏళ్లు వెనక్కి వెళ్ళిందన్నారు. కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాస్తూ పేదలను మోడీ సర్కార్ ముక్త తిప్పలు పెడుతుందని ప్రభాకర్ విమర్శించారు. మహనీయుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తోట్లు పొడవడమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా మోడీ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మోడీని ప్రధాని పదవి నుంచి గద్దె దించే వరకు భారత్ బచావో కొనసాగుతుందన్నారు.

25న బీజేపీ బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 25న ఒంగోలులో జరిగే బిజెపి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక బిజెపి ఒంగోలు అసెంబ్లీ నియోజక వర్గం కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి 9 సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 25న ఒంగోలులో బిజెపి బారీ బహిరంగ సభను నిర్వహిస్తుందన్నారు.ఈ బహిరంగ సభకు బిజెపి జాతీయ నాయకులు హాజరవుతారన్నారు. కేంద్రం ఉండి రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం వేల కోట్లు నిధులు విడుదల చేసిందని, అయితే వాటిని రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం వాటిని తమ పథకాలుగా చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారన్నారు. వీటన్నిటినీ ప్రజలకు తెలియజేస్తు ఈనెల 20 నుండి ఒంగోలునగరంలో ఇంటింటికి బిజెపి పేరుతో కరపత్రాలను పంచనున్నట్లు తెలిపారు. ఒంగోలు అసెంబ్లీ నియోజక వర్గం కన్వీనర్ యోగయ్యయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌తో పాటుగా మంత్రి వర్గంలోని అందరూ అవినీతిపరులే అన్నారు. చంద్రబాబు అమిత్‌షాతో కలిస్తే వైసీపీకి వచ్చిన నష్టమేంటో చెప్పాలన్నారు. రానున్న ఎన్నికలలో వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి కృష్ణారెడ్డి, బిజెపి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ సెగ్గం శ్రీనివాసరావు, మధుయాదవ్, పి మోజే,కొఠారి సుధాకర్, కృష్ణవేణి, ఆరిఫ్వా, డి శివాజీ యాదవ్, రాజయపాటి అజయ్, పి ఉమారాణి, సత్యవతి, కె ఆంజనేయులు, డి మనోజ్ యాదవ్, ఎం మురళీయాదవ్, కాటా కృష్ణమూర్తి, శీరీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జగనన్న కిట్ అందజేత

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం గ్రామపంచాయతీ కొణిజేటి రోశయ్య కాలనీలో జగనన్న దీవెన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోట్ బుక్స్, జగనన్న కిట్స్ , నూతనంగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అద్దంకి: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న గ్రామీణ వైద్యుడు ఆర్ఎంపీ తాళ్ళూరి సత్యన్నారాయణకు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ డా.ఫణీంద్రబాబు శుక్రవారం రూ.40వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, సభ్యులు చుండూరి మురళీ సుధాకర్, చప్పిడి వీరయ్య, కొల్లా భువనేశ్వరి, రంగిశెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలి

నాని చిత్రపటాన్ని చెప్పులతో కొట్టిన జనసైనికులు

విశాలాంధ్ర-ఒంగోలు : పేర్ని నాని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి ఇష్టమొచ్చి నట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని, తగిన బుద్ధి చెప్తామని జనసైనికులు హెచ్చరిం చారు. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆదేశాలు మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని చిత్రపటానికి చెప్పులు దండేసి చీపుర్లతో వీర మహిళల చేతులు మీద కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలాగా రమేష్ మాట్లాడుతూ పిచ్చికుక్క పేర్ని నాని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం మా జన సైనికుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఇంకోసారి ఇదే మళ్లీ జరిగితే బందర్‌లో పేర్ని నాని ఇంటినీ ముట్టడిస్తామని ప్రజా నాయకుడైన మా పవన్ కళ్యాణ్ మీద అవాకులు చావాకుల పేలితే ఈ వైసీపీ నాయకులకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని హెచ్చరించారు. కృష్ణ, పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల మీద నిత్యం పోరాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద పిచ్చికూతలు కూస్తున్న బందర్ పిచ్చికుక్క పేర్ని నానికి జనసేన పార్టీ వీర మహిళల తరపున హెచ్చరిక జారీ చేస్తున్నాం, జగన్ రెడ్డి మెప్పుకోసం మా నాయకుడి మీద అవాకుల చవాకులు పేలితే వీర మహిళ అందరం కలిసి మీ ఇంటిని ముట్టడిస్తామని అన్నారు.

పకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్,జనసేన పార్టీ కార్యదఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి,సుధాకర్ చంగలశెట్టి, నవీన్ పవర్, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీమన్నారాయణ, సుభాని, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యక్రమల కమిటీ సభ్యులు సుబ్బారావు మేడిశెట్టి,బొందిల మధు, తిరుమల శెట్టి నాని,మని ఈదుపల్లి,40,41వ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ పవన్, కృష్ణ, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 21వ డివిజన్ అధ్యక్షులు వాసుకి నాయుడు, 25వ డివిజన్ అధ్యక్షులు నరేంద్ర పోకల,28వ డివిజన్ అధ్యక్షులు పోకల నరేంద్ర, జనసేన నాయకులు అవినాష్ పర్చూరి, చెన్ను నరేష్, నాగరాజు ఈదుపల్లి,వీర మహిళ మాదాసు సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.